VOLUME THIRTY SEVEN (New Testament - Hebrews, Part 4)

# క్రొత్త నిబంధన

**Contributing Editors : R. Lona Lyster, Doris Stuber Moose, Maureen Pruitt**
**Illustratiions by : Francis H. Hertzler**

ఇంగ్లీషు భాష నుండి భారతీయ భాషలన్నిటిలోకి (తెలుగులోకి) తర్జుమా చేయుటకు గుడ్‌లైఫ్ మినిస్ట్రీస్, హైదరాబాదు, తెలంగాణా వారికి బైబిల్ విజువల్స్ ఇంటర్ నేషనల్ వారిచే వ్రాతపూర్వక అనుమతి ఇవ్వబడింది. ఈ పాఠములను కాపీ (జిరాక్స్) చేసుకోవడమూ, మా అనుమతి లేకుండా ఇతరులకు అమ్మడమూ **చట్టరీత్యా నేరము.**

## 1 వ పాఠము
## పాత నిబంధన ఇచ్చుట

**చదువవలసిన లేఖనాలు:**
నిర్గమ 19:1 – 20:26; 24:1-8; 34:29-32; హెబ్రీ 8:6-13; 9:1-15, 18-22

**పాఠం గురి:** మోషే దినాల్లోని ప్రజలు దేవునికి విధేయత చూపడంలో ఎల్లప్పుడూ విఫలమైనప్పటికీ, క్రీస్తు దినాల్లోని విశ్వాసులు ఆయనకు విధేయత చూపగల శక్తిని కలిగియున్నారని చూపించుట.

**మీ విద్యార్థులు ఏమి తెలుసుకోవాలి:** దేవునికి విధేయత చూపునట్లు విశ్వాసులకు పరిశుద్ధాత్మ సహాయపడుతున్నారు.

**మీ విద్యార్థులు ఏమనుకోవాలి:** దేవున్ని సంతోషపెట్టాలనే తీవ్రమైన ఆశ ఉండాలి.

**మీ విద్యార్థులు ఏమి చేయాలి:** ఏమి చేయమని దేవుడు చెప్పారో, వాటిని చేయుటకు పరిశుద్ధాత్ముడు శక్తినిస్తారని వారు నమ్మాలి.

**ఉపాధ్యాయుల, విద్యార్థుల నోటుపుస్తకం కోసం పాఠం యొక్క సంక్షిప్త రూపం:**

1. పాత నిబంధన – దేవునిచే ఇవ్వబడింది.
   (నిర్గమ 19:3-6; 20:1-7)
2. పాత నిబంధన – మధ్యవర్తి ద్వారా ఇవ్వబడింది.
   (నిర్గమకాండము 19:17; 20:19; 24:2-4; 34:29-32)
3. పాత నిబంధన – రక్తంతో ముద్రవేయబడింది.
   (నిర్గమకాండము 24:6-8; హెబ్రీయులకు 9:18-22)
4. పాత నిబంధన తాత్కాలికమైనది.
   (హెబ్రీయులకు 8:6-13)

**గుర్తుంచుకోవలసిన వాక్యభాగం:**
"గొఱ్ఱెల గొప్ప కాపరియైన యేసు అను మన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమునుబట్టి మృతులలో నుండి లేపిన సమాధానకర్తయగు దేవుడు, యేసు క్రీస్తు ద్వారా తన దృష్టికి అనుకూలమైన దానిని మనలో జరిగించుచు, ప్రతి మంచి విషయములోను తన చిత్త ప్రకారము చేయుటకు మిమ్మును సిద్ధపరచును గాక. ఆమేన్." – హెబ్రీయులకు 13:20-21.

**పాఠము:**

ఒక గ్రామంలోని కొందరు వారికి సమీపంలో ఉన్న వేరొక గ్రామంలోని మరి కొందరితో పోటీ పడుటకు ఆహ్వానించబడ్డారు అనుకుందాం. వారిలో నుండి ఇద్దరు ఈతగాళ్ళనూ, ఇద్దరు పరుగు పందెగాళ్ళనూ, ఇద్దరు ఎక్కువ ఎత్తు గెంతేవారినీ, ఇద్దరు ఈటెను (జావెలెన్) ఎక్కువ దూరం విసరగల వ్యక్తులనూ మనం ఎంపిక చేయవలసి ఉంటే ఎన్నో చర్చల తర్వాత ఫలితాలు ఈ క్రింది విధంగా ఉన్నాయనుకుందాం.
ఉత్తమ ఈతగాడు: జాన్
తదుపరి మంచి ఈతగాడు: పీటర్
ఉత్తమ పరుగుపందెగాడు: జాన్
తదుపరి మంచి పరుగుపందెగాడు: థామస్
ఉత్తమ ఎక్కువ ఎత్తు గెంతే వాడు: జాన్
తదుపరి ఎక్కువ ఎత్తు గెంతేవాడు: జేమ్స్
ఉత్తమ ఎక్కువ దూరం ఈట విసరే వాడు: జాన్
తదుపరి ఎక్కువ దూరం ఈటె విసరేవాడు: ఆండ్రూస్

పీటర్, థామస్, జేమ్స్, ఆండ్రూస్ మంచి పందెగాళ్ళే. కానీ జాన్ వారి కంటే ఉత్తముడు. అంతేగాక అన్ని పందెములో ఉత్తముడు.

ఆ విధంగానే యూదులకు చెందిన ప్రవక్తలూ, దూతలూ, యాజకులూ, నాయకులూ మంచివాళ్ళే గానీ ఉత్తములు కాదంటూ హెబ్రీపత్రిక బోధిస్తున్నది. యేసు క్రీస్తు భూమిపై జన్మించేవరకు దేవుడు వారందరిని ఒక నిర్దిష్టమైన పని కోసం వాడుకున్నారు. దేవుని కుమారుడు ప్రవక్తల కంటే ఉత్తముడు. దూతల కంటే ఉత్తముడు. యాజకుల కంటే ఉత్తముడు. మోషే కంటే శ్రేష్ఠుడు. నిజానికి ఆయన అందరికంటే శ్రేష్ఠుడు. ఈ సత్యాలు హెబ్రీపత్రిక చదవడం ద్వారా తేటగా గ్రహించవచ్చు. అంతేగాక ఉత్తమ నిబంధనకు ఉ